కౌంటింగ్ కేంద్రం వద్ద భారీ బందోబస్తు

సుబేదారి, జూన్ 3 : వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో మంగళవారం నిర్వహించే ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది, అనుమతి ఉన్న అభ్యర్థుల ఏజెంట్లు, మీడియా ప్రతినిధులను మాత్రమే లోపలికి అనుమతిస్తారు. లెక్కింపు కేంద్రం ప్రధాన గేట్ నుంచి వంద మీటర్ల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసు అధికారులు తెలిపారు. బందోబస్తు విధుల్లో ముగ్గురు డీసీపీలు, పది మంది ఏసీపీలు, 29మంది సీఐలు, 52 మంది ఎస్సైలు, పోలీసుల సిబ్బందిని మోహరించనున్నారు. ఫలితాల వెల్లడి తర్వాత ర్యాలీలు, సభలకు అనుమతి లేదని సీపీ అంబర్ కిశోర్ ఝా చెప్పారు.

నెక్కొండలో గాలివాన బీభత్సం

- కూలిన చెట్లు..

విద్యుత్ సరఫరాకు అంతరాయం

నెక్కొండలో కారుపై కూలిన చెట్టు

నెక్కొండ/చెన్నారావుపేట, జూన్ 3: గాలివాన ఆదివారం రాత్రి బీభత్సం సృష్టించింది. నెక్కొండ మండలంలోని పలు గ్రామాల్లో చెట్లు కూలి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో పార్కింగ్ చేసిన అడ్డి వ్యాపారికి చెందిన కారుపై చెట్టు కూలి ఇంజిన్ దెబ్బతిన్నది. రామాలయంలో ఓ వేపచెట్టు వేళ్లతో సహా పెకిలి యాగశాలపై కూలింది. మరికొన్ని చెట్లు కూలిపోయాయి. నెక్కొండలో రైల్వే ట్రాక్‌కు ఓ వైపుతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచి రాత్రంతా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సోమవారం మధ్యాహ్నం వరకు సిబ్బంది విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో యువరైతు కోరె రాకేశ్‌కు చెందిన రెండు ఎకరాల బొప్పాయి తోట తోట నేలవాలింది. దీంతో సుమారుగా రూ.30వేల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపారు.

గాలి దుమారానికి ఎగిరిపోయిన ఇంటి పైకప్పు

శాయంపేట : మండలంలోని పత్తిపాకలో ఆదివారం రాత్రి ఈదురు గాలులతో కురిసిన వానకు గ్రామానికి చెందిన నక్క రాజేందర్ ఇంటి పైకప్పు ఎగిరిపోయింది. అదృష్టవశాత్తు రాజేందర్, అతడి భార్యాపిల్లలకు ఏమీ కాలేదు. కాగా, రేకులతో పాటు గోడలు కూలడంతో ఇంట్లోని సామగ్రి ధ్వంసమై లక్ష రూపాయల వరకు నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు. తమను ఆదుకోవాలని అధికారులను కోరాడు.

10 నుంచి ఆర్ట్స్ కాలేజీలో తరగతులు ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, జూన్ 3 : కేయూ ఆర్ట్స్ కాలేజీలో బీఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థులకు ఈ నెల 10 నుంచి మూడు, ఐదో సెమిస్టర్ తరగతులు ప్రారంభం కానున్నట్లు ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి సోమవారం తెలిపారు. విద్యార్థులు తరగతులకు హాజరుకావాలని, అటెండెన్స్ లేని వారిని పరీక్షలకు అనుమతించబోమన్నారు.

చెరువులను కాపాడాలి

హనుమకొండ చౌరస్తా, జూన్ 3 : చెరువులను కబ్జాదారుల చెర నుంచి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఓరుగల్లు చెరువుల పరిరక్షణ సమితి, ఆక్రమిత చెరువుల పునరుద్ధరణ సంస్థ చైర్మన్ వక్కల కుమార్ అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. భూకబ్జాదారులు చెరువులను పూడ్చి ఇళ్లు నిర్మించుకోవడం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోయి నీటి సమస్యలు ఏర్పడుతున్నాయని, పశువులు, పక్షులు దాహాన్ని తీర్చుకోవడానికి నీరు దొరక్క ప్రాణాలను వదులుతున్నాయన్నారు. సమావేశంలో ఆకుల రవి పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

మమత

నయీంనగర్, జూన్ 3 : కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఓ మహిళ అదృశ్యమైంది. కేయు సీఐ సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని గోపాల్‌పూర్, విజయ గణపతి కాలనీకి చెందిన కేథారి రమేశ్ భార్య మమత (32)కు 8143298138, 9849689668 నంబర్ల నుంచి ఎస్ఎంఎస్‌లు వస్తున్నాయి. దీనిపై భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో మమత తన కుటుంబ సభ్యులకు చెప్పకుండా ఆదివారం బయటికి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులతో కలిసి మమత కోసం వెతికినా ఆచూకీ తెలియలేదు. రమేశ్ ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. సదరు మహిళ ఎవరికైనా కనిపిస్తే కేయూసీ పోలీస్ స్టేషన్ లేదా 8712685115, 8712685089, 8712685004 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

కాజీపేట, జూన్ 3 : కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో సోమవారం మృతిచెందాడు. సీఐ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ప్రగతి నగర్‌లోని వినాయక ట్రేడర్స్ ఎదురుగా డివైడర్ మధ్య గుర్తు తెలియని వ్యక్తి పడి ఉన్నట్లు స్థానికుల నుంచి 108 సిబ్బందికి సమాచారం వచ్చింది. సిబ్బంది వెళ్లి పరీక్షించి ఆ వ్యక్తి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఎస్సై లవన్ కుమార్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుడి ఎడమ కంటిపై గాయాలున్నట్లు చెప్పారు. దీంతో అనుమానాస్పద మృతి కేసు నమోదు చేశామని తెలిపారు. మృతుడి వయసు 25 –35 ఏళ్ల మధ్య ఉంటుందని, బ్లూ, వైట్, గ్రీన్ కలర్ నెక్ టీ షర్టు, లైట్ బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడని చెప్పారు. మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీలో భద్ర పరిచామన్నారు. సంబంధీకులు కాజీపేట పోలీస్ స్టేషన్ లేదా 8712685122, 8712685008 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, Smt. RAMA DEVI, W/o. LINGALA JAGAN REDDY (Old Name), My Name Changed as LINGALA RAMA DEVI (Updation Aadhar & DOB 20-05-1953), W/o. LINGALA JAGAN REDDY (New Name), (SURNAME OF HUSBAND ADDED), R/O, 2-8-263/1/9/B, Vijayapal Colony, Road Number-3, Waddepally, Hanumakonda Dist., T.S., -506370.

WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327729

WANTED FEMALE TELECALLERS
★Urgent Requirement for ICICI, HDFC Bank Personal Loans Fresher Female Tele-Callers, Vacancies: 40, Sal+Inc. etc.., Job Location: HNK, Cont: 8886188690.
NTW-5697

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

దీనస్థితిలో శాయంపేట చేనేత సొసైటీ

- సీఎం దృష్టికి సమస్యలు తీసుకెళ్తాం
- బతుకమ్మ చీరెల బిల్లులు చెల్లించాలి
- చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు వీరమోహన్

చేనేత సొసైటీని పరిశీలిస్తున్న చేనేత ఐక్యవేదిక నాయకులు

శాయంపేట, జూన్ 3 : శాయంపేట చేనేత సహకార సంఘం దీనస్థితిలో ఉన్నదని విషయాన్ని రాష్ట్ర చేనేత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆయనను ఇక్కడికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ అన్నారు. చేనేత సహకార సంఘాన్ని సోమవారం సందర్శించారు. సంఘంలో పేరుకుపోయిన వస్త్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాయంపేట చేనేత సంఘం పెద్దదని, ఇందులో కేవలం పదిమందికి మాత్రమే పని కల్పిస్తున్నారని, కార్మికులందరికీ పని కల్పించడంతో పాటు కూలి రేట్లు పెంచాలని పేర్కొన్నారు. రోజుకు కనీసం రూ.100 నుంచి 200 సంపాదించలేకపోతున్నారన్నారు. చేనేత, మరమగ్గాల కార్మికుల సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 17వేల మగ్గాలు మాత్రమే పనిచేస్తున్నాయని అధికారులు చెబుతున్నట్లు తెలిపారు. గతంలో హైదరాబాద్‌లోనే 100కు పైగా షోరూంలు ఉండేవని, టెస్కో ఆస్తులను ప్రభుత్వం అమ్ముకుందని, వస్త్ర దుకాణాలను తొలగించారన్నారు. బతుకమ్మ చీరెలకు రూ.222 కోట్ల నిధులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. సహకార సంఘంలో సభ్యత్వం ఉన్న వారందరికీ ఓటు హక్కు కల్పించాలని, నేతన్న భరోసా పథకాన్ని అమలు చేసి ప్రతి కార్మికుడికి రూ.15వేలు అందేలా చర్యలు తీసుకోవాలని, అర్హులకు పింఛన్లు ఇవ్వాలని, కూలీ రేట్లు పెంచాలని చేనేత మంత్రితో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాశ్, ఐక్యవేదిక కార్యనిర్వాహక అధ్యక్షుడు సదానందం, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, క్రమశిక్షణ సంఘం చైర్మన్ నారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలు సునీత, రాష్ట్ర మహిళా కార్యదర్శి శారద, స్థానిక సొసైటీ చైర్మన్ శంకరలింగం, డైరెక్టర్లు లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఆనందం, పద్మ పాల్గొన్నారు.

కోటలో సమస్యలను పరిష్కరించాలి

మంత్రి సురేఖకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఖిలావరంగల్, జూన్ 3: ఖిలావరంగల్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక నాయకులు సోమవారం మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం అందజేశారు. కోటలోని ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులకు మరమ్మతులు చేపట్టాలని, స్వయంభు దేవాలయం అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని, పర్యాటకుల కోసం హరిత హోటల్ నిర్మించాలని, మట్టికోట చుట్టూ రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. కోటలోని అన్ని సామాజిక వర్గాలకు చెందిన శ్మశాన వాటికల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని, రాతికోట చుట్టూ రోడ్డుకు ఇరువైపుల పెరిగిన ముళ్లపొదలను తొలగించాలని, నూతనంగా నిర్మించిన మ్యూజియాన్ని ప్రారంభించాలని కోరారు. పడమరకోట అగడ్డ వద్ద ఉన్న నాగమ్మ దేవాలయం నిర్మాణానికి సహకరించాలని పేర్కొన్నారు. కోట ప్రాంతంలో రాత్రి 10గంటల తర్వాత తాగునీటిని సరఫరా చేస్తున్నారని, ఫలితంగా రోజంతా కూలి పనులు, వ్యవసాయ పనులు చేసుకొని వచ్చిన వారు పట్టుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని, ఉదయం 7గంటలకు సరఫరా చేపించాలని కోరారు. స్థానిక నాయకులు సాగర్ల శ్రీనివాస్, గజ్జెల శ్యాం, పోశాల సారంగపాణి, బైరబోయిన రవియాదవ్, ఎనకంటి నర్సింగం ఉన్నారు.

విశ్వసృష్టికర్త విశిష్టతపై శాంతికృష్ణ ప్రసంగం

పర్వతగిరి, జూన్ 3: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలోని అమెరికా అధ్యక్ష భవనమైన వైట్‌హౌస్‌లో విశ్వసృష్టికర్త విరాట్ విశ్వకర్మ పరమేశ్వరుల విశిష్టతను శ్రీశాంతి క్రిష్ణ సేవా సమితి అధ్యక్షుడు వంగాల శాంతికృష్ణ వివరించారు. అమెరికావాసులకు అవగాహన కల్పించారు. విశ్వకల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని చౌటపల్లికి చెందిన ఆయన కొన్ని రోజులుగా ప్రపంచ వ్యాప్తంగా విశ్వసృష్టికర్త విరాట్ విశ్వకర్మ పరమేశ్వరుల విశిష్టతను తెలుపుతూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

పేద విద్యార్థులకు ఉచిత విద్య

ఖానాపురం, జూన్ 3: తండ్రి మృతిచెందిన ఇద్దరు పేద విద్యార్థులకు గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యజమాని టెన్త్ వరకు ఉచితంగా విద్యనందిస్తామని హామీ ఇచ్చారు. మండల కేంద్రానికి చెందిన కొలిశెట్టి ప్రసాద్ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. కాగా మృతదేహాన్ని నర్సంపేట గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ వేములపల్లి సుబ్బారావు సందర్శించి నివాళులర్పించారు. నిరుపేద కుటుంబం కావడంతో ఆరో తరగతి చదువుతున్న కూతురు వైష్ణవి, మూడో తరగతి చదువుతున్న కుమారుడు వర్షిత్‌కు టెన్త్ వరకు గీతాంజలి డీజీ స్కూల్‌లో ఉచితంగా విద్యనందిస్తానని హామీ ఇచ్చారు.

పబ్లిక్ గార్డెన్స్‌లో ఎల్ ఈడీ స్క్రీన్ ఏర్పాటు

హనుమకొండ, జూన్ 3 : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం ప్రజల సౌకర్యార్థం హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్‌లో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసీఐ నుంచి నేరుగా ప్రసారం చేయడానికి లింక్ ఏర్పాటు చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈగ మల్లేశంకు సన్మానం

మల్లేశంను సన్మానిస్తున్న నాయకులు

న్యూశాయంపేట, జూన్ 3 : తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉద్యమకారులు, జేఏసీ కన్వీనర్లకు హంటర్‌రోడ్‌లోని డీ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి నాయకత్వంలో సన్మానం నిర్వహించారు. మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, ఆచార్య కోదండరాం, ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, మామిడాల యశస్వినిరెడ్డి, మాజీ ఎంపీ మధుయాష్కీ, అంజన్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే గడ్డం వివేక్, సిరిసిల్ల రాజయ్య, ఎంపీ పసునూరి దయాకర్, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, అజ్మీరా సీతారాంనాయక్ హాజరయ్యారు. ఉద్యమ సమయంలో రాజకీయ పార్టీల యువజన సంఘాల జేఏసీ కన్వీనర్‌గా ప్రథమంగా కేడీసీ గ్రౌండ్‌తో పాటు 2009 నుంచి 2014 వరకు 10 జిల్లాల్లో తెలంగాణ ధూంధాం కార్యక్రమాలను నిర్వహించి, ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్రను పోషించిన ఈగ మల్లేశంను నాయకులు శాలువాతో సత్కరించి అమరవీరుల స్తూపం గుర్తు మెమెంటో అందజేశారు.

అనుమతి లేకుండా టేకుచెట్ల నరికివేత

ఖానాపురం, జూన్ 3: మండల కేంద్రం శివారులోని ఖబరస్థాన్‌లో అనుమతి లేకుండా ఓ వ్యక్తి 26 టేకుచెట్లను నరికేశాడు. ఖబరస్థాన్ ప్రహరీ నిర్మాణానికి ప్రభుత్వం రూ.5లక్షల నిధులు మంజూరు చేసింది. నిర్మాణ పనులను చేపట్టేందుకు కాంట్రాక్టర్ 20ఏళ్లకు పైగా ఉన్న టేకుచెట్లతోపాటు ఇతర చెట్లను అనుమతి లేకుండా నరికేశాడు. నర్సంపేట ఎఫ్ఆర్వో రవికిరణ్‌ను వివరణ కోరగా టేకుచెట్లు నరికేసిన విషయం తన దృష్టికి వచ్చిందని, వాల్టా యాక్టు ప్రకారం చెట్లు నరికేసిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పకడ్బందీ ఏర్పాట్లు

కేంద్ర ఎన్నికల పరిశీలకురాలు బండారి స్వాగత్ రన్‌బీర్‌చంద్

కాశీబుగ్గ, జూన్ 3: వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు పరిశీలకురాలు బండారి స్వాగత్ రన్‌బీర్‌చంద్ తెలిపారు. సోమవారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించి ఓట్లు లెక్కింపు కేంద్రాలను తనిఖీ చేశారు. ఆమె వెంట అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, సంధ్యారాణి, జిల్లా నోడల్ అధికారులు, తహసీల్దార్లు, రెవెన్యూ ఉన్నారు.

ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కేంద్ర పరిశీలకురాలు

4 రోజుల నుంచి నీటి సరఫరా బంద్

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

సైకిల్‌పై నీళ్లు తెస్తున్న గ్రామస్తులు

ఆత్మకూరు, జూన్ 3 : నీరుకుళ్ల గ్రామ శివారులోని కందిబండలో నాలుగు రోజుల నుంచి నీరు రాక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కందిబండలో మొత్తం 75 కుటుంబాలు ఉన్నాయి. నీరు రాక పోవడంతో కిలోమీటర్ దూరంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో ఉన్న చేతి పంపు వద్దకు వెళ్లి నీటిని తీసుకు వస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు తమ సమస్యను విన్నవించుకున్నప్పటికీ స్పందించడం లేదని ఆరోపించారు. తమ గ్రామానికి మిషన్ భగీరథ నీరు రావడం లేదని, సంబంధిత అధికారులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

విద్యుదాఘాతంతో పశువుల మృతి

నల్లబెల్లి/ హసన్‌పర్తి/పర్వతగిరి, జూన్ 3: పలుచోట్ల గాలివానతో కరెంట్ తీగలు తెగిపడగా విద్యుదాఘాతానికి గురై మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. హసన్‌పర్తి మండలం బైరాన్‌పల్లికి చెందిన పిడుగు దేవేందర్‌యాదవ్ వ్యవసాయ పొలం సమీపంలోని కంచెలో సోమవారం మధ్యాహ్నం ఎడ్లు, ఆవును మేతకోసం తోలుకెళ్లాడు. ఆదివారం రాత్రి ఈదురుగాలులకు విద్యుత్ పోల్ విరిగి పడగా రెండు ఎడ్లు, ఆవు వైర్లకు తాకడంతో అక్కడికక్కడే మృతిచెందాయి. విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఏఈ తరుణ్, వెటర్నరీ డాక్టర్ అర్చనక్రాంతి చేరుకొని పరిశీలించారు. పర్వతగిరి మండల కేంద్రంలోని దేవీలాల్ తండాకు చెందిన ధరావత్ వెంకన్నకు చెందిన ఎద్దు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేత మేస్తుండగా వైరు తాకడంతో అక్కడికక్కడే మృతిచెందింది. నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి శివారులోని పొలాల్లో ఆదివారం రాత్రి విద్యుత్ తీగలు తెగి కింద పడ్డాయి. ఈ విషయాన్ని గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ స్పందించలేదని వారు వాపోయారు. గొర్రెలను మేత కోసం కాపరులు తోలుకెళ్లగా విద్యుత్ తీగలు తాకి షాక్‌కు గురై మూడు గొర్రెలు మృతిచెందాయని బాధితులు కన్నెబోయిన కుమారస్వామి, అడ్డగట్ల శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ ఏడీఈ లక్ష్మణ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి గొర్రెలకాపరులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

పర్వతగిరిలో పిడుగుపాటుతో గేదె..

పర్వతగిరి : పిడుగుపాటుతో మండల కేంద్రంలో ఆదివారం రాత్రి నర్సెట్టి రాజుకు చెందిన గేదె మృతిచెందింది. పశువైద్యాధికారి డాక్టర్ వరిపెల్లి నరేష్ సందర్శించారు. గేదె విలువ సుమారు రూ.70వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య

రవి (ఫైల్)

ఖిలావరంగల్, జూన్ 3: రైలుకింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సోమవారం వరంగల్, కాజీపేట రైల్వేస్టేషన్ల మధ్య జరిగింది. వరంగల్ జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా కొడకొండ్లకు చెందిన గుగులోత్ రవి (32) కాజీపేట దర్గా సమీపంలో నివసిస్తూ తాపీమేస్త్రీగా పనిచేస్తున్నాడు. ఈనెల 2న హనుమాన్ మాల విరమణ తర్వాత మద్యం తాగి భార్యను తీవ్రంగా కొట్టాడు. దీంతో ఆమె పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో జీవితం మీద విరక్తి చెంది, భార్య అనితకు ఫోన్ చేసి చెప్పి కాజీపేట దర్గా రైల్వేగేటు సమీపంలో రైలుకింద పడి ఆత్మహత్య చేసుకుంటున్నాడు.

ట్రాక్టర్ రోటవేటర్ కింద పడి రైతు మృతి

కమలాపూర్, జూన్ 3 : మండలంలోని పంగిడిపల్లికి చెందిన నాగుల శ్యామ్ (38) ట్రాక్టర్ రోటవేటర్ కింద పడి మృతి చెందినట్లు గ్రామస్తులు సోమవారం తెలిపారు. శ్యామ్ తన భూమిలో ట్రాక్టర్ రోటవేటర్‌తో దున్నుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడిపోయాడు. దీంతో రోటవేటర్ కర్రులు కుచ్చుకుపోయి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఎంజీఎం దవాఖానకు తరలించారు. అతడికి భార్య ఉన్నది.

ట్రాక్టర్, కారు ఢీకొని ఒకరు...

ఐనవోలు : ట్రాక్టర్, కారు ఢీకొని ఒకరు మృతిచెందిన ఘటన సోమవారం జరిగింది. ఎస్సై అనిల్‌కుమార్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెస్ట్ గోదావరి జిల్లా ఇరగవరం మండలం ఏలిటిపాడుకు చెందిన కౌజు రవినాగబాబు(35) కుటుంబ సభ్యులు, స్నేహితులు ఐదుగురితో కలిసి కరీంనగర్‌లో ఉంటున్న స్నేహితుడు వెంకన్న వద్దకు కారులో బయల్దేరారు. భట్టుపల్లి నుంచి నల్గొండకు రెండు షోరూమ్ ట్రాక్టర్లు జాయింట్‌గా వెళ్తుండగా మండలంలోని పంథిని శివారులో సోమవారం తెల్లవారుజామున ఢీకొన్నాయి. దీంతో కారులో ప్రయాణిస్తున్న రవినాగబాబు అక్కడికక్కడే మృతిచెందాడు. కారులో ఉన్న మరో ఇద్దరితోపాటు ట్రాక్టర్ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో ఎంజీఎం దవాఖానకు తరలించారు. భార్య కౌజు లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై తెలిపారు.

భారీ వాహనాలను అడ్డుకున్న గ్రామస్తులు

మడికొండ, జూన్ 3: మడికొండ చౌరస్తా నుంచి ధర్మసాగర్ వైపు భారీ వాహనాలను అనుమతించొద్దని సోమవారం గ్రామస్తులు లారీలను అడ్డుకున్నారు. పోలీసులు భారీ వాహనాలకు అనుమతి లేదంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి వదిలేశారని, సిబ్బందిని పెట్టి లారీలను దారి మరల్చాలని కోరారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గ్రామస్తులకు నచ్చజెప్పడంతో గొడవ సద్దుమనిగింది. పది నిమిషాల పాటు ధర్మసాగర్ వైపు వాహనాలు నిలిచాయి.

తడిసిన ధాన్యం పరిశీలన

అశోక్‌నగర్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న సివిల్ సప్లయ్ డీఎం సంధ్యారాణి

ఖానాపురం, జూన్ 3: మండలంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి అశోక్‌నగర్, ఖానాపురంలో ధాన్యం తడిసింది. అశోక్‌నగర్‌లో తడిసిన ధాన్యాన్ని సోమవారం సివిల్ సప్లయ్ డీఎం సంధ్యారాణి పరిశీలించారు. బస్తాలో నింపిన ధాన్యం తడవడంతో లారీలను రప్పించి మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వెంటనే కాంటాలు అయ్యేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. తక్కళ్లపల్లి రవీందర్ రావు, రైతులు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన కోళ్ల వ్యాన్.. ఇద్దరి పరిస్థితి విషమం

కాజీపేట, జూన్ 3 : కాజీపేట పట్టణం 47వ డివిజన్‌లోని డీజిల్ కాలనీ చౌరస్తా ప్రధాన రహదారిపై యూ టర్న్ తీసుకుంటున్న బైక్‌ను కోళ్లవ్యాన్ ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు చిన్న పిల్లలతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం రాత్రి జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. మడికొండకు చెందిన యశ్వంత్ (21), అంజయ్య (21)తో పాటు మరో ఇద్దరు చిన్న పిల్లలతో కలిసి కాజీపేట నుంచి మడికొండకు వస్తూ డీజిల్ కాలనీలో పెట్రోల్ కోసం యూటర్న్ తీసుకుంటున్నారు. మడికొండ నుంచి కాజీపేట వైపు వస్తున్న వ్యాన్ అదుపు తప్పి ఢీకొట్టింది. ఈ ఘటనలో యశ్వంత్, అజయ్య లకు తీవ్ర గాయాలు కాగా వారిని 108లో ఎంజీఎం దవాఖానకు తరలించారు.

మొక్కలను సిద్ధంగా ఉంచాలి

దామెర, జూన్ 3 : మండల కేంద్రంలోని నర్సరీని ఎంపీడీవో కల్పన సోమవారం సందర్శించారు. మొక్కల ఎదుగుదలపై పంచాయతీ కార్యదర్శి నరేశ్‌ను అడిగి తెలుసుకున్నారు. హరితహారంలో నాటేందుకు నర్సరీల్లో మొక్కలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో శారద, టీఏ సురేందర్ పాల్గొన్నారు.

జెండాఎగురవేసి నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ

రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే నరేందర్

కరీమాబాద్, జూన్ 3: కేసీఆర్ పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మ